# గాంధీ చిత్రయజ్ఞం



"మన సాహిత్య సమావేశంతో బాటు ఒక చిత్రకళా ప్రదర్శన కూడా ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుంది"

కాని బాబూ! బాగా ప్రయాసతో కూడుకొన్న పని ఈ చిత్రకారులందరితో వేగడం చాలా కష్టం!

"అలా కాదు! అది ఏర్పాటు చెయ్యడం మీరనుకున్నంత కష్టం కాదు. ఆ భారం కూడా నామీద పడెయ్యండి! నేనా తంటాలన్నీ పడతాను"

కవి ఈమాట అన్న తరవాత ఆహ్వాన సంఘ సమావేశానికి హాజరయిన ఇరువురు సభ్యులు ఆలోచనల్లో పడ్డారు. కవి ఒక్క దమ్ము లాగి ఆరిపోతూన్న చుట్టకు ప్రాణప్రతిష్ఠ చేశాడు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడొక మాజీ హైకోర్టు జడ్జీ. ఆయన కళ్ళజోడు తీసి తుడుస్తూ "మీరా తంటాలన్నీ పడతానంటే నా అభ్యంతరం ఏమీ లేదు" అన్నాడు.

"ఆఁ ఆ తిప్పలన్నీ నేను పడతాను. ఆ పని నామీద వదిలెయ్యండి."

కవి ఇచ్చిన హామీతో ఆ వ్యవహారం అంతటితో తేలిపోయింది. ఒక బ్రహ్మాండమయిన సాహిత్య సమావేశం జరపాలని ఆహ్వాన సంఘం నిర్ణయించింది. పెద్దపెద్ద సినిమా తారల దగ్గరనుంచీ వ్యాపారస్తుల దగ్గరనుంచీ చందాలు వసూలు చెయ్యడానికని కవి అధ్వర్యాన ఒక చిన్న ఉపసంఘం కూడా ఏర్పాటయింది. ఇక ఈ సాహిత్య సమావేశానికి అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలి. మళ్ళీ ఆహ్వాన సంఘం తర్జనభర్జనల్లో పడింది. ఒక సభ్యుడొక ప్రఖ్యాత రచయిత పేరు సూచించాడు.

"బాగానే ఉంది. కాని ఆయన కమ్యూనిస్టు దృక్పథం ఉన్నవాడని వింటున్నాము. అయినా మీ అభిప్రాయం కూడా చెప్పండి!"

ఆమీద మరొక సభ్యుడు "ఆయన్ని అధ్యక్షుణ్ణి చేస్తే వర్తకులు చందాలివ్వరు. అది అలాగ ఉండగా పోలీసువాళ్ళ గొడవ కూడా బయల్దేరుతుంది. మరి అధ్యక్షులికి కూడా" అని నీళ్ళు నమిలి ఊరుకున్నాడు.

దానిమీద కవి మళ్ళీ అందుకున్నాడు "ఇదిగో! చూడండి! మన ఇంత పలుకుబడి ఉన్న ఘరానా మనిషిని వొదులుకుంటే ఇక మనకి పనులు సాగవు. ఏది ఎలా ఉన్నా సభలు జరగాలంటే పోలీసువాళ్ళ సహాయం తప్పదు. వస్తే అప్పగిస్తే వాళ్ళు కమ్యూనిస్టుల్లాగే ఇట్టే చేసుకుని చక్కాపోతారు. మనం ఇది బాగా ఆలోచించవలసిన విషయం —"

"వాళ్ళని సూక్ష్మబుద్ధిలాగ చూస్తే రమ్మంటే కాల్చి మరీ వస్తారండీ!"

దీనిమీద కొందరు నవ్వారు. చివరికి అధ్యక్షుడు పెదిమి విరవడంతో మరొకరెవ్వరు ఈ వ్యక్తిని సమర్థించడానికి సాహసించలేదు. కవి కొంత నిరుత్సాహపడ్డా నలుగురితోను తనుకూడా ఆ విషయం వదిలివేస్తున్నట్లు మాట్లాడకుండా ఊరుకున్నాడు.

ఆ తర్వాత ఇంకొక ఆహ్వానసంఘ సభ్యుడు ఇంకొక ప్రసిద్ధ రచయిత పేరు సూచించి "ఈయన మన సమావేశానికి అన్ని విధాలా తగినవాడు. మనం తప్పకుండా ఈయన్ని పిలవాలి" అన్నాడు. అధ్యక్షుడు అంగీకార సూచకంగా నలుగురివైపూ పరికించాడు. కాని మొదట ఒక అధ్యక్షుని పేరు సూచించిన వ్యక్తి దీనికి వ్యతిరేకించాడు.

"మనం కమ్యూనిస్టు అభిప్రాయాలున్న వారిని కాదన్నప్పుడు కాంగ్రెసువారూ పనికిరారు."

"దానికీ దీనికీ చాలా తేడా ఉందండి!"

"ఏమీ లేదు! ఇదీ ఒక రాజకీయ పక్షమే!"

"మీరు వాళ్ళనీ వీళ్ళనీ ఒకేలాగే చూస్తే ఎలాగ!"

అధ్యక్షుడు [illegible]తో తీవ్రంగా వాగ్వాదం జరగకుండా ఆ విషయం అంతటితో ఆగిపోయింది. వేడి చల్లారిన తరవాత గుప్పుగుప్పున చుక్కలు పీల్చి కవి ఇలాగ అన్నాడు. "సాహిత్యం అన్నది రాజకీయాలన్నిటికీ అతీతమైనది అయినా అది విశ్వజనీన

